సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 7 జూలై 2024 పేజీలు 9

## జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం

# రచ్చ రచ్చ




- నగర మేయర్ డిప్యూటీ మేయర్లను పార్టీ మారినందుకు రాజీనామా చేయాలని టిఆర్ఎస్ బిజెపి కార్పొరేటర్లు పెద్ద ఎత్తున నినాదం చేశారు
- నాలుగు సార్లు వాయిదా పడ్డ సమావేశం
- ప్లకార్డ్స్ పట్టుకొని మేయర్ పోడియం వద్దకు దూసుకుపోయి నినాదాలు చేసినా టిఆర్ఎస్ బిజెపి కార్పొరేటర్లు
- మరణించిన ప్రజాప్రతినిధులకు సంతాపం తెలిపిన సభ్యులు
- ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- కొత్త అధికారులు టీం తమ ముందున్న ఛాలెంజెస్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నారు
- జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాటా

వివరాలు 2లో



# నేడే గోల్కొండ బోనాలు

- నేడే చారిత్రాత్మకమైన గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ప్రారంభం
- గోల్కొండ కోటలో భారీ ఏత్తున ఏర్పాట్లు చేపట్టిన దేవాదాయ శాఖ అధికారులు-ఉత్సవ కమిటీ బృందం
- ఆలయ ప్రాంగణాన్ని దేదీవ్యంగా తీర్చిదిద్దిన ఆలయ ట్రస్టు బోర్డు ఈ.ఓ.రాజు కోవెల
- భారీ ఏత్తున పోలీసు బలగాల మోహరింపు



వివరాలు 2లో

### నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి జీవితాలను

## ఆగం చేయొద్దు

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి దశల వారిగా ఉద్యోగాల భర్తీ
టిపిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపదేళ్లుగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇపుడు నిరుద్యోగుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని టి పిసిసి క్యాంపెయిన్ కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట సభ్యులు మధుయాష్కి గౌడ్ విమర్శి ంచారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం పేరిట ఆనాడు యువతను రెచ్చగొట్టి వారి బలిదానాలకు కేసీఆర్, హ రీష్‌రావు, కేటీఆర్‌లు కారణమయ్యారని ఇప్పుడు కూడా నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. తెలంగాణ వస్తే ఇంటికో ఉద్యోగం అని చెప్పిన కేసిఆర్

మిగతా 7లో

### భూదేవి నగర్ రైల్వే స్టేషన్‌కు

## రోడ్డు సౌకర్యమేది?!




ఆల్వాల్ మేజర్ న్యూస్ : నూతనంగా ఏర్పాటుచేసిన భూదేవి నగర్ రైల్వే స్టేషన్ కు వేంకటపుర, చిత్తరయ్య కాలనీ, దినకర్ నగర్, కోత్తబస్తి, ఇందిర నగర్, లోతుకుంట, భూదేవినగర్, రాజీవ్ నగర్, శివనగర్, టేలికా మ్ నగర్, సుభాష్ నగర్ , అనేక కాలనీల, వాసులకు అందుబాటు లో ఉన్న భూదేవి నగర్ రైల్వే స్టేషనుకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం లేకపోవడం తో రోజువారి ప్రయానాలు చేయాల నుకునేవారికి ఇబ్బందిగా ఉంది.

మిగతా 7లో

# జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశం రచ్చ రచ్చ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో శనివారం 9వ సాధారణ సమావేశం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... నగర సమగ్ర అభివృఎద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో అధికారులకు ప్రజాప్రతినిధులు పూర్తి సహకారాన్ని అందించాలన్నారు. జిహెచ్ఎంసి కి ఇటీవల కమిషనర్ తో పాటు పలువురు అధికారులు కొత్తగా వచ్చారని, ఆయా విషయాలపై అవగాహన ఏర్పరచుకుని, సమస్యలను పరిష్కరించడానికి దృఎష్టి సారించినట్లు తెలిపారు.మేయర్ సభ ప్రారంభ ఉపన్యాసం మొదలు పెట్టగానే టిఆర్ఎస్, బిజెపి కార్పొరేటర్లు ప్లకార్డ్లు పట్టుకుని పోడియం వైపుకు తీసుకుపోయి ప్రసంగించకుండా నినాదాలు చేస్తూ అడ్డుపడ్డారు. దాంతో మేయర్ 15 నిమిషాల పాటు సభను వాయిదా వేశారు. వాయిదా వేసిన తిరిగి సభ ప్రారంభం అయిన తర్వాత ఇటీవల మరణించిన ప్రజాప్రతినిధులు లాస్య నందిత, కార్పొరేటర్ సబీనా బేగం, రాజ్యసభ సభ్యుడు డి. శ్రీనివాస్ లకు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కొందరు సభ్యులు వారి సేవలను గుర్తిస్తూ కొనియాడారు. సంతాపం వ్యక్తం చేసిన పిదప సభ కొనసాగుతుండగానే సభ్యులు పదేపదే అడ్డుపడడంతో మేయర్ సభను నిరవధిక వాయిదా వేశారు.అనంతరం సభలో చర్చనీయ అంశాలకు సమాధానం లభించి నట్లుగా ఎజెండా అంశాలు ఆమోదం పొందినట్లు తెలియజేస్తూ టీ బ్రేక్ అంటూ వాయిదా మేయర్ ప్రకటించారు.అంతకు ముందు కమిషనర్, కొత్తగా వచ్చిన ఉన్నతాధికారుల పరిచయ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి కొత్త టీం అందరికీ జిహెచ్ఎంసిలో గల ప్రాబ్లమ్స్ అవగాహన వచ్చిందని, సమస్యల పరిష్కారం పై దృఎష్టి సారించామన్నారు. కొత్త టీం అందరూ తమ ముందున్న ఛాలెంజ్లను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రేపటి నుండి బోనాలు ప్రారంభమవుతున్నాయని, బోనాలు, మొహరం తదితర పండుగలు సాఫీగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున నగరంలో ఎదురయ్యే పలు సమస్యలను పరిష్కరించే విధంగా పూర్తి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సుమారు 150 వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించామని, వాటర్ లాగిన్ పాయింట్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేసే విధంగా ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు చేశామని, అన్ని బృఎందాలు క్షేత్ర పరిధిలో అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. మాన్సూన్ లో వ్యాధులు ప్రబలకుండా, దోమల నివారణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నగర అభివృఎద్ధికి చేపట్టే అన్ని కార్యక్రమాలకు సభ్యులు తమ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. ఈవిడియం కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ... మాన్సూన్ సీజన్ లో డీ సిల్టింగ్, వాటర్ లాగింగ్ కాకుండా తమ బృఎందాలు అన్నివేళలా క్షేత్ర పరిధిలో ఉంటాయని, ట్రాఫిక్ సజావుగా వెళ్లే విధంగా ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అదేవిధంగా నాళాలు, లేక్స్, ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా రక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, శాసనసభ్యులు, జూబ్లీహిల్స్, అంబర్ పేట్, ముషీరాబాద్, సనత్ నగర్, కుత్బుల్లా పూర్, ఉప్పల్, మల్కాజిగిరి, ఎం ఎల్ సి లు మహమూద్ అలీ, సురభి వాణి దేవి, ఎం ఐ ఎం, ఎం ఎల్ సి రహ్మత్ అలీ బిగ్, జోనల్ కమిషనర్లు అనురాగ్ జయంతి, హేమంత్ కేశవ్ పాటిల్, అపూర్వ్ చౌహాన్, ఉపేందర్ రెడ్డి, రవి కిరణ్, అడిషనల్ కమిషనర్ స్నేహ శబరిష్, కే శ్రీవాస్తవ, శివ కుమార్ నాయుడు, గీత రాధిక, పంకజ, ఈ ఎన్ సి జియా ఉద్దీన్, సి ఈ దేవానంద్, సి సి పి రాజేంద్రప్రసాద్ నాయకు ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్ర బాబు రేవంత్ భేటీ శుభ సూచకం

### డాక్టర్ వర్రె వేంకటేశ్వర్లు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి హైదరాబాదులో సమావేశం కావడం అభినందనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృఎద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తో పాటు, పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తత్సబంధాలు కొనసాగించడం రాష్ట్ర అభివృఎద్ధికి దోహదపడు తుందన్నారు. గత 10 ఏళ్లుగా 9వ షెడ్యూల్లో 23 అంశాలు, 10వ షెడ్యూల్లో 30 అంశాలపై ఇప్పటివరకు ఏకాభిప్రాయం రాలేదని, దీంతో విభజన అంశాలు పెండిగ్ లో ఉన్నాయని ప్రస్తుత సీఎంలు ఆ సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యం లో తెలంగాణ అభివృఎద్ధి పథంలో నడుస్తుందన్నారు. సుపరిపాలన దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను రాజకీయ నాయకులను ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించి పారదర్శకమైన పాలన అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం పై హర్షం వ్యక్తం చేస్తూ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పత్రిక ప్రకటన జారీ చేశారు.



# నేడే గోల్కొండ బోనాలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఏప్పుడెపుడా ఏదురుచూస్తున్న గోల్కొండ కోటలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలు ఈనెల 7వ తేది ఆదివారం నుంచి ప్రారంభం అయి,ఆగస్టు,4వ తేదిన అమ్మవారి బోనాలు ముగుస్తాయి. ఇక్కడి అమ్మవారికి వారంలో రెండు సార్లు అనగా ఆదివారం,గురువారం రోజుల్లో భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. గత కొన్ని రోజులుగా అమ్మవారి ఆలయం పరిసరాల్లో భక్తులను రద్దీని తట్టుకునేందుకుగాను అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో దేవాదాయ శాఖ అధికారులు తమవంతు కృషి చేస్తున్నారు. ఈసారి గోల్కొండలోని శ్రీజగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలను కనివిని ఏరుగనిరీతిలో భారీ ఏత్తున నిర్వహించడమేగాక, ఆలయంకువచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వంకూడ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులందరు సమన్వయంగా వ్యవహారించి, నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తమవంతు కృషి చేసి,బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి అమ్మవారి బోనాలకు కేవలం రూ.11 లక్షలే నిధులను మంజూరు చేసి చేతులుదులుపుకుంది. వాస్తవానికి ఇక్కడి అమ్మవారి దేవాలయంలో నెల రోజులపాటు కొనసాగే బోనాల ఉత్సవాలకు కేవలం రూ.11 లక్షల నిధులను కేటాయించడం ఎంతవరకు సమంజసమని భక్తులు,ఉత్సవ కమిటీవారు ప్రశ్నిస్తున్నారు. కేవలం వారం రోజులు,రెండు రోజులపాటు కొనసాగే దేవాలయాలకు లక్షల్లో నిధులు మంజూరు చేస్తే, నెల రోజులపాటు కొనసాగే ఆలయానికి కేవలం రూ.11 లక్షల నిధులు కేటాయించడం సరియైన పద్ధతికాదని భక్తులుసైతం రాష్ట్ర ప్రభుత్వంమీద ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. తెలంగాణ ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో జరుపుకునే పండుగల్లో అమ్మవారి బోనాల పండుగకు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను తిలకించాలంటే అందుకు ప్రతీరూపం చారిత్రాత్మకమైన గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాలే తగిన సాక్ష్యం. అందుకే భక్తులు ఇక్కడి అమ్మవారిని " తమ ఇంటి ఇలవెల్పుఅని.... భక్తుల కోర్కెలు తీర్చే అమ్మవారుగా తరతరాలుగా భక్తులు అమ్మవారిని కొలుస్తారు. అందుకే అమ్మవారి బోనాలు వచ్చిందంటేచాలు చిన్నారుల్లో,యువకుల్లో,మహిళల్లో, వృద్ధుల్లో చెప్పలేనంత ఆనందం పెల్లుబీకుతుంది.బోనాల రాకతో తెలంగాణ ప్రాంతంలోని అమ్మవారి ఆలయాలను ఆలయ నిర్వాహకులు ఎంతో అందంగా ముస్తాబు చేస్తుంటారు. గోల్కొండ కోటపైన వెలసిన శ్రీజగదాంబిక అమ్మవారిని దర్శించుకోవాలంటే నాడు ఎన్నో అవస్థలకు గురిఅయ్యేవారు. రాను రాను అమ్మవారి ఆలయానికి చేరుకునేందుకు ప్రభుత్వ అధికారులు మెట్లను నిర్మించడంలో భక్తుల సంఖ్య ఏటేటా పెరుగుతుంది. చారిత్రాత్మకమైన గోల్కొండలోని జగదాంబిక అమ్మవారి బోనాలు తెలంగాణ ప్రజలకు పుట్టినిల్లు. తెలంగాణ ప్రాంతంలో బోనాలు ఉత్సవాలు మొట్ట మొదట గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారి ఆలయంనుంచే ప్రారంభం అయి నెల రోజుల తర్వాత ఇక్కడి అమ్మవారి బోనాలతోనే ముగియడం అనవాయితీగా వస్తోంది. ప్రతి ఏటా ఆషాడ మాసంలో వచ్చే అమ్మవారి బోనాలను తెలంగాణ ప్రజలు ఎంతో భక్తిభావంతో ఈ పండుగను జరుపుకుంటారు. తెలంగాణ ప్రాంతవాసులు తరతరాలుగా ఆషాడ మాసంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం అనావాయితీగా వస్తున్న ఆచారం. ఈ ఆచారం నేటికి చెక్కుచెదరకుండ కొనసాగుతుంది. ప్రధానంగా రాజధాని నగరంలో బోనాల ఉత్సవాలను నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి అమ్మవారి ఆలయాల్లో మరమ్మతు పనులు చేపడుతుంది.

**నాడు గోల్కొండ నవాబులు.... నేడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ.....**

గోల్కొండను పాలించిన గోల్కొండ నవాబులే స్వయంగా శ్రీజగదాంబిక అమ్మవారి ఆలయాన్ని నిర్మించి అప్పట్లోనే మతసామరస్యాన్ని చాటిచెప్పారు. అంతేగాక ఆనాటినుంచికూడ గోల్కొండ నవాబులు ప్రతి ఏటా అమ్మవారికి ఆషాడ మాసంలోవచ్చే బోనాల పండుగకు ప్రత్యేకంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించేవారు. ఇదే అనవాయితీని రాష్ట్ర ప్రభుత్వంకూడ తన వంతు బాధ్యతగా ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రిచేత అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుంది. ఇదిలా ఉండగా తెలంగాణలో బోనాల పండుగ జాతర ఇక్కడి జగదాంబిక ఆలయంనుంచే ప్రారంభం అవుతున్న నేపథ్యంలో, జంట నగరంలోని పలు చారిత్రాత్మకమైన అమ్మవారి ఆలయాలకు "సారే రూపం"లో అమ్మవారికి పట్టు వస్త్రాలను జగదాంబిక ఆలయ కమిటీవారు సమర్పించడంకూడ కొనసాగుతుంది.

**జగదాంబిక అమ్మవారి ఆలయంలో పూజల విశిష్టత.....** ఏ ఆలయంలో లేని పూజల విశిష్టత ఇక్కడి జగదాంబిక ఆలయంలో కొనసాగడం తరతరాలుగా వస్తున్న ఆచారం. ప్రధానంగా బోనాల పండుగ ప్రారంభం అయిన రోజునుంచి ముగింపువరకు ఆలయంలో అమ్మవారికి "తొమ్మిది ప్రత్యేక పూజలు" నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ తొమ్మిది పూజల్లో ప్రతి వారం అనగా ఆదివారం,గురువారం రోజుల్లో భక్తులు వేలాది సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. ఈ రోజుల్లోనే అమ్మవారి ఆలయం భక్తులతో జనసంద్రంగా,భారీ సందడితో క్రిక్కిరిసిపోయి,పెద్ద జాతరను తలపిస్తోంది. అంతేగాక ఈ నెల రోజులపాటు గోల్కొండ కోటలోకి ఉచితంగా ప్రవేశం లభిస్తోంది. ప్రతి ఏటా అమ్మవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉండడం గమనార్హం.

**జూలై,7వ తేదినుంచి ఆగస్టు,4వ తేదివరకు కొనసాగనున్న శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి బోనాలు....** చారిత్రాత్మకమైన గోల్కొండలోని శ్రీ జగదాంబిక అమ్మవారి బోనాలు ఈనెల 7వ తేదినుంచి ప్రారంభం అయి ఆగస్టు,4వ తేదిన బోనాల ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ ట్రస్ట్ బోర్డు ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్ రాజు కోవెల,ఉత్సవ కమిటీ తాత్కలిక చైర్మన్ కాంతా అర్వింద్ మహేష్కుమార్లు తెలిపారు. జూలై,7వ తేదిన లంగర్హౌజ్ చౌరస్తావద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి అమ్మవారి బోనాల జాతరకు లాంఛనంగా ప్రారంభిస్తుండడం ఆచారం. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులుగాని,జిల్లా ఇన్ఛార్జీ మంత్రి గార్లచే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను ప్రారంభిస్తుంటారు. ఇక్కడినుంచే జిల్లా ఇన్ఛార్జీ మంత్రి,రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి చేత ప్రత్యేకంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను తీసుకువచ్చి,అమ్మవారికి సమర్పిస్తుంటారు. వారంలో రెండు రోజుల చొప్పున తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులు అమ్మవారికి బోనంను సమర్పిస్తారని ఆలయ ఈ.ఓ. రాజు కోవెల, ఉత్సవ కమిటీ తాత్కలిక చైర్మన్ కాంతా అర్వింద్ మహేష్ కుమార్లు పేర్కొన్నారు. ఇక్కడి అమ్మవారి బోనాల ఉత్సవాలకు తిలకించేందుకు జంట నగరాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలనుంచి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చి, అమ్మవారికి ప్రత్యేకంగా సాక,బోనాలను సమర్పించి,తమ మొక్కుబడులను తీర్చుకుంటారు. భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండ పూర్తి ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని,అమ్మవారి బోనాల సందర్భంగా శాంతిభద్రతలకు ఏలాంటి విఘాతం కలుగకుండా భారీ ఏత్తున గోల్కొండ కోట పరిసరాల్లో పోలీసు బలగాలను రంగంలోకి దింపినట్లు గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్ తెలిపారు.



# భారత దేశ కళలు, సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ

● క్లాసిక్ డాన్స్, భరతనాట్యంలో రాణిస్తున్న తెలుగు అమ్మాయి ● అమెరికాలో శిక్షణ - స్వదేశంలో మొదటి ప్రదర్శన
● హైదరాబాద్‌లో ఆకట్టుకున్న రేవకుంట కృతిక భరత నాట్యం ప్రదర్శన ● దేశం మీద చూపిన మమకారానికి పలువురి ప్రశంసలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భారతీయ కళలు, సంస్కృతి సాంప్రదయాల పై మక్కువతో అమెరికాలో ఉంటున్న రేవకుంట క్రి తికి భరత నాట్యం ప్రదర్శన హైదరాబాద్ నగరంలో అరంగ్రేటంతో అందరిని అబ్బురపరి చింది. వనస్థలిపురంనకు చెందిన రిషికేష్ శిల్ప ల కుటుంబం కొన్ని సంవత్సరాల క్రితం అమెరికా వెర్జీనియాలో స్థిర పడింది. ప్రస్తుతం క్రితిక 12వ తరగతి పూర్తి చేసి టాక్సస్ సిటీలో ఇంజనీరింగ్ లో జాయిన్ అయింది. మొదటి నుండి భారత దేశ కళలు, సంస్కృతి, సాంప్రదాయాలపై మక్కువతో క్లాసిక్ డాన్స్, భరతనాట్యంలో అమెరికాలో శిక్షణ తీసుకుంది. ప్రదర్శనల కోసం అమెరికాలో అవకాశం వచ్చినా హైదరాబాద్‌లోనే తన మొదటి ప్రదర్శన ఉండాలన్న సంకల్పంతో శనివారం సాయంత్రం నగరంలోని భారతీయ విద్యా భవన్‌లో భరత నాట్యం ప్రదర్శన చేసింది. కుమారి క్రితిక భరత నాట్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. నాట్యంలో అమ్మాయి హావ భావాలు ఎంతగానో అలరించాయి. దేశం మీద మమకారంతో చిన్నారి చూపిన మమకారానికి అందరూ ప్రశంసించారు.



## జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తూ నగరాభివృఎద్ధిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వం ఎంతసేవు ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను చేర్చుకొని రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు కానీ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదు అని అన్నారు. ప్రభుత్వం గుర్తించాల్సిందే ఏమిటంటే తెలంగాణకు హైదరాబాద్ గుండెకాయవంటిది. హైదరాబాద్ మహానగర అభివృఎద్దే రాష్ట్రాభివృఎద్ధిపై తప్పక ప్రభావం చూపుతుంది. కనీస మెజారిటీ సంఖ్య లేకుండానే మేయర్, డిప్యూటీ మేయర్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం తప్పుడు సాంప్రదాయానికి తెరలేపింది. ఇకనైనా ప్రభుత్వం రాజకీయాలను పక్కకు పెట్టి అభివృఎద్ధిపై దృఎష్టి సాధించకుంటే రానున్న రోజుల్లో అన్ని వేదికలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అది ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా మా బాధ్యత అని అన్నారు.

## కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు కష్ట సుఖాల్లో ఒకరికొకరు

### అండగా నిలబడాలి-అదనపు కలెక్టర్ వెంకటాచారి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కులాంతర వివాహాలు చేసుకున్న జంటలు కష్టసుఖాల్లో ఒకరినొకరుల అండగా నిలబడి ముందుకు వెళ్ళాలని అదనపు కలెక్టర్ ఈ. వెంకటాచారి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతి ఫిక్స్డ్ డిపాజిట్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న వారు కష్ట సుఖాలను,సమస్యలను సమిష్టిగా ఏదుర్కొని,ధైర్యంగా జీవించాలని,సమాజంలో ఒక మార్పు తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కులాంతర వివాహాలు చేసుకున్న 33 జంటలకు ఒక్కొక్కరికి రూ. 2.50లక్షల చొప్పున మొత్తం 82 లక్షల 50వేల ఫిక్స్డ్ డిపాజిట్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కదిరవన్,ఉప సంచాలకులు జిల్లా ఏస్సీ అభివృద్ధి శాఖ అధికారి పెరిక యాదయ్య,చార్మినార్ ఏ.ఎస్.డబ్ల్యు.ఓ. గట్టు మల్లు,శ్రీనివాస్‌బాబు, అరవింద్ మూర్తి, శ్రీశైలం,శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## సి.పి.ఆర్.పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించిన డిఎం అండ్ హెచ్ఓ డా.జె. వెంకటి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమీర్‌పేట్‌లోని నేచురల్ క్యూర్ ఆసుపత్రిలో బల్కంపేట రేణుకా ఏల్లమ్మ దేవాలయంలో పనిచేసే ఉద్యోగులు,సిబ్బంది,ఆశా కార్యకర్తలకు సి.పి.ఆర్.మీద ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.జె. వెంకటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సి.పి.ఆర్.పైన తగిన శిక్షణ కలిగి ఉండాలని, గుండెపాటు, ఇతర కారణాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి సి.పి.ఆర్.చేసి,అందులో ఉన్న ఆసుపత్రికి తరలించుటద్వారా ప్రాణాపాయ స్థితినుంచి కాపాడేందుకు ఎంతో వీలుకలుగుతుందన్నారు. బోనాల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి స్వచ్ఛంధం కార్యకర్త తప్పని సరిగ్గా సి.పి.ఆర్.పైన పూర్తి అవగాహన కలిగిఉండాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డా. రేవతి, కిమ్స్ వైద్య బృందం,మీడియా అధికారి శ్రీనివాస్‌రావు,వైద్యులు,ఆశా వర్కర్లు, దేవాదాయ శాఖ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

# నివాళి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ధర్మపురి శ్రీనివాస్ రాజ్య సభ మాజీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి మరియు మాజీ పిసిసి అధ్యక్షులు మృఎతి పట్ల హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ధర్మపురి శ్రీనివాస్ గొప్ప రాజకీయ అనుభవం కలిగిన పరిపక్వమైన నాయకులని, కష్ట సమయాల్లో కూడా మంచి నిర్ణయాలు తీసుకునే శక్తి సామర్థ్యం ఉన్న నేత అని, వారు వెనుకబడి వర్గాల నుండి వచ్చి అంచలంచలుగా రాజకీయాల్లో ఎదిగారని, తనకు వారు అత్యంత ఆత్మీయమైన మిత్రులని దత్తాత్రేయతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేసుకున్నారు. తాను రైల్వే శాఖ సహాయ మంత్రిగా నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో అభివృఎద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు విచ్చేసి నిజామాబాద్ అభివృఎద్ధి కోసం మంచి సలహాలు, సూచనలు అందించారని, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో కూడా సలహాలు ఇచ్చేవారని, వారి మృఎతి దేశ రాజకీయాలకు, ప్రత్యేకించి తెలంగాణ రాజకీయాలకు తీరని లోటు అని, వారి మృఎతి వల్ల తెలంగాణ ఒక పాత తరం నాయకున్ని కోల్పోయిందని, దత్తాత్రేయ గారు పేర్కొన్నారు శ్రీనివాస్ ఆత్మకు శాంతిని చేకూర్చాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలంలో తట్టుకోవడానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భావతంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు నివాళి అర్పించారు.



## ప్రారంభం

గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శారదా మహిళామండలి ఆషాడం సేల్ వస్త్రాల మేళను కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్ ప్రారంభించారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**



నూతనంగా జిహెచ్ఎంసి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి కాటా ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి **(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ (ప్రతినిధి)**

IN THE COURT OF HON'BLE
JUNIOR CIVIL JUDGE CUM XIV
ADDL METROPOLITAN MAGISTRATE, HAYATHNAGAR
AT. HAYATHNAGAR
OS.No. 503 of 2024
Between:
Surampally Ragini & 2 others ...Plaintiffs
AND
The Thasildar-cum-Jt Sub-registrar, Mandal Revenue Office, Abdullapurmet Mandal, Ranga Reddy District. ...Defendants
To
2. All concerned.
Please take notice that the above named Plaintiffs have filed a suit to declare them as Legal Heirs of Late Surampally Sudhir Kumar, in respect of below mention property and the same is posted to 2-8-2024 objections. Any person/s having objection may appear before the above named court at 10.30 am on the said date either in person or through an Advocate, failing which the matter will be heard ex-parte and orders will be passed on merits. Hence this notice.
SCHEDULE OF PROPERTY
All that part and Parcel of the Open Plot bearing No.11 Block- A, Southern Part in Sy.No.953 admeasuring 200 Sq.yards situated at Koheda Village, Hayathnagar Mandal, Ranga Reddy District bounded by and presently at Koheda Village, Abdullapurmet Mandal.
NORTH : Part of Plot No.11 SOUTH : Plot No.12 EAST : 50 Ft wide Road WEST : Part of Plot No.22
// BY THE ORDER OF THE COURT//
M.RAVI KUMAR, Advocates
# SRL COLONY ROAD NO.7.
H.No. 1-2-236/30/N, KOTHAPET
HYDERABAD-500035

IN THE COURT OF THE
HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT : AT HAYATHNAGAR
O.S.no. 415 of 2024
Between:
Kasadi Ashwini & Others ... Plaintiffs
AND
1. The Tahsildhar, Abdullapurmet Mandal, Ranga Reddy District
2. All concerned ... Defendants
NOTICE
To
1. All concerned ... Defendant no.2
Please take notice that, the Plaintiffs filed the above suit against you for declaration of Plaintiffs as legal heirs of Late Potharaj Srinivas and the same is posted on 08.07.2024. That the general public who ever may concerned can appear before the above said Hon'ble Court on 08.07.2024 at 10.30 AM with objections if any in support of your claim or else the Hon'ble Court will proceed for granting legal heirs certificate in favour of the Plaintiffs.
// BY ORDER OF THE COURT /1
Date : 05.07.2024
J. SATYANARAYANA
D. SHAM SUNDER & I. SRINIVAS
Advocates
Office at H no.10-456/2, PVN Colony, Malkajgiri, Hyderabad — 500 047
Coll no. 8985803501, 8555998931

# సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ఆర్థిక క్రమశిక్షణకు ఒక మార్గం

## బంధన్ ఏఎంసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సిస్టమేటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) ఆర్థిక క్రమశిక్షణకు ఒక మార్గమని బంధన్ ఏఎంసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ గౌరబ్ పారిజా తెలిపారు. మ్యూచువల్ ఫండ్స్లో పెరుగుతున్న ఎస్ఐపీ ఇన్ఫ్లోల ట్రెండ్ను పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. రెండు దశాబ్దాలుగా మ్యూచువల్ ఫండ్ నహీ హై నుంచి మ్యూచువల్ ఫండ్ సహీ హైకు మారామన్నారు. మ్యూచువల్ ఫండ్ల ప్రధాన స్రవంతిలో భాగంగా మారాయన్నారు. పొదుపులో సిస్టమేటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ బాగా పెరిగినందున జెన్ జెడ్ ద్వారా ఎక్కువగా స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. ఈ పెట్టుబడి క్రమబద్ధమైన, క్రమశిక్షణా విధానాన్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు. పెట్టుబడిదారులు శీఘ్ర రాబడికి మించి చూడవచ్చన్నారు. ఫండ్ దీర్ఘకాలిక పనితీరుపై దృ ష్టి పెట్టవచ్చని పేర్కొన్నారు. అనేక మార్కెట్ సైకిల్స్లో రాబడిని అందించడంలో స్థిరత్వం, బలమైన ఫండ్కు గుర్తుగా ఉంటుందని తెలిపారు. దీర్ఘకాలంలో పెట్టుబడిదారులు రిస్క్ మేనేజ్మెంట్తో వృాఎద్ధి సామర్థ్యాన్ని సమతుల్యం చేసే ఆస్తి కేటాయింపు వ్యూహాలను చూడవచ్చన్నారు. పెట్టుబడిదారులు చేసే సాధారణ తప్పు మార్కెట్ కదలికల ఆధారంగా ఎస్ఐపీ ప్రారంభించడం, ఆపడం అన్నారు. వీటిని ఎంచుకోవడంలో ప్రధాన ప్రయోజనం ఏమిటంటే.. పెట్టుబడిదారులు వారానికి, నెలకి, త్రైమాసికంలో చిన్న మొత్తాలను పెట్టుబడి పెట్టవచ్చని తెలిపారు. కాంపౌండింగ్ రాబడిని పొందడం, పెట్టుబడి దారుడిలో ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడం, పెట్టుబడిదారుడి పెట్టుబడిని మార్కెట్ ప్రతికూల త/క్రాష్ నుంచి రక్షించడం, ఎప్పుడైనా ఉపసంహ రణ సౌలభ్యం ఉంటా యన్నారు. క్రమశిక్షణతో కూడిన విధానాన్ని అవలంబించడం, మారుతున్న పోకడలు గురించి జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుం దన్నారు. పెట్టుబడిదారులు దీర్ఘకాలిక పెట్టుబడి హోరిజోన్ను కలిగి ఉండాలన్నారు. పెట్టుబడిదారులు తమ నష్టాలు, రాబడిని సమతుల్యం చేసుకోవడానికి ఈక్విటీ, డెట్, హైబ్రిడ్ ఫండ్ల మిశ్రమంలో పెట్టుబడి పెట్టడానికి ఉపయోగించవచ్చన్నారు. మెరుగైన డిజిటల్ ప్లాట్ఫారమ్లు, ఏఎంసీల ద్వారా పెట్టుబడులపై అవగాహన కల్పించడంతో ప్రజలకు మరింతగా అందుబాటులోకి వస్తాయన్నారు. దీర్ఘకాలిక పెట్టుబడికి సాధనంగా ఉంటుందన్నారు. పెట్టుబడిదారుల వయస్సు, వ్యక్తిగత ఆర్థిక పరిస్థితులు, లక్ష్యాలు, రిస్క్ టాలరెన్స్ వంటి పరిస్థితులపై ఎక్కువగా ఆధారపడి ఉండాలన్నారు. ఇప్పుడు ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమీప హోరిజోన్లో ఉండటంతో మార్కెట్లో ఆశావాదం ఉందన్నారు. యువ పెట్టుబడిదారులు కెరీర్ ప్రారంభంలో వీటిని ప్రారంభించడం వల్ల ప్రయోజ నకరమైన స్థితిలో ఉంచవచ్చన్నారు. సవాలు చేసే మార్కెట్ పరిస్థితులను మరింత ప్రభావవంతంగా నావిగేట్ చేయడానికి పోర్ట్ఫోలియోలను వైవిధ్యపరచాలని తెలిపారు. క్రమశిక్షణతో కూడిన విధానానికి మార్కెట్ నష్టాలను అర్థం చేసుకోవడం, అంగీకరించడం చాలా అవసరమన్నారు.

# హస్తినాపురం నాగార్జునలో ఘనంగా ఫ్రెషర్స్ డే

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సాగర్ రోడ్డు హస్తినాపురం సెంట్రల్ కాలనీ లోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ లో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ గుమ్మకొండ రజనీ విఠల్ రెడ్డి మాట్లాడుతూ కొత్త విద్యార్థులు పాత విద్యార్థులతో కలిసి పోవడానికి ఈ ఫ్రెషర్స్ డే దోహదం చేస్తుందని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను గుర్తించి వారిని ఆ రంగాలలో ప్రోత్సహించాలని ఆమె సూచించారు. తమ విద్యాసంస్థలలో విద్యా బోధనతో పాటు ఇతర అంశాలకు కూడా తగినంత ప్రోత్సాహం ఇస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రాథమిక స్థాయిలో మాంటెస్సోరి విధానంలో థీమ్ బేస్డ్ బోధన తో పాటు ప్లే వే విధానాలు అవలంభిస్తున్నట్లు రజనీ విఠల్ రెడ్డి తెలిపారు. విశాలమైన అవుట్ డోర్, ఇండోర్ ఆట స్థలాలు, స్విమ్మింగ్ పూల్, ఆడియో విజువల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.




కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, ప్రిన్సిపాల్ విజయ కుమార్ రావు, ఇన్చార్జీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొహమ్మద్ క్యాప్ మార్ట్ షోరూంలో అందుబాటులోకి....

# పులిచర్మంను తలపించే పోతురాజుల వస్త్రాలు,,,నాణ్యమైన చెర్ల కోళ్ల



చార్మినార్, మేజర్ న్యూస్: ప్రజల మనోభావాలను గౌరవిస్తూ పండుగలు, వారి సంప్రదాయాలతోపాటు సీజనల్ వస్త్రాలు అందుబాటులోకి తెచ్చే మొహమ్మద్ క్యాప్ మార్ట్ తాజాగా బోనాల పోతురాజుల సంప్రదాయ వస్త్రాలను అందుబాటులోకి తెచ్చారు. ఇదిలావుంటే హైదరాబాద్ పాతబస్తీలోని బోనాల ఉత్సవాల్లో పోతరాజులకు ప్రత్యేక స్థానముంది. పోతురాజంటే ఏడుగురు అక్కల ముద్దుల తమ్ముడు. అమ్మవారిని పొలిమేర నుంచి గ్రామంలోని దేవాలయానికి తీసుకొచ్చేటప్పుడు, అనంతరం సాగనంపేటప్పుడు రక్షకుడిగా ముందు నడుస్తూ ఉంటాడు తమ్ముడు పోతరాజు. పోతురాజు చూపిన దారిలోనే అమ్మవార్లు నడుస్తారని భక్తులు బావిస్తారు. పోతరాజు గావుతో శాంతించి పొలిమేర దాటుతారని నమ్ముతారు భక్తులు.బో నాల జాతరలో పోతరాజు విన్యాసాలు అందరినీ ఆకట్టుకుంటాయి. శరీరం నిండా పసువు, కుంకుమ పూసుకొని, చేతిలో చెర్నాకోల, కళ్ళకు కాటుక, నోట్లో నిమ్మకాయలతో నృాఎత్యం చేస్తూ వేలాది మంది భక్తజన సందోహం నడుమ పోతరాజు చేసే సందడి అంతా ఇంతా కాదు. అమ్మవారికి నైవేద్యం సమర్పించే సమయంలో అతను కొరడాలతో చేసే నృాఎత్యం కన్నులపండువగా ఉంటుంది.పోతూ రాజుల కోసం పులి చర్మంను తలపించే వస్త్రాలు సిద్ధం తెలంగాణ సాంస్కృాఎతి సంప్రదాయలు తెలిపే బోనాల ఉత్సవలలో పోతురాజుల కోసం పాత బస్తి మదీనా చౌరస్తా లో గల నూట ఇరువై సంవత్సరాలు చరిత్ర కలిగిన మొహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహమ్మద్



ఇల్యాస్ బుఖరి ప్రజల అభిష్టం మేరకు ఈ సంవత్సరం పోతూ రాజులకు పులి చర్మంను తలపించే బట్ట (వస్త్రం )ను ప్రత్యేకంగా తయారు చేయించారు, పోతూ రాజులకు పులి చర్మంను తలపించే బట్టను తొడిగిస్తే మరింత ఆకర్షనగా ఉంటుందని ప్రజల కోరిక మేరకు తమ షాప్ లో పులిచర్మంను తలపించే బట్ట,(వస్త్రం)మీటర్ రూ. 150, నుంచి రూ.350,ధరకు అందు బాటులో ఉన్నయని మొహమ్మద్ క్యాప్ మార్ట్ నిర్వాహకుడు మహమ్మద్ ఇలియాస్ బుఖారి తెలిపారు. తెలంగాణ సాంస్కృాఎతి చాటే బోనాల పండుగకు చాటుతాయని బోనాలు నిర్వహించే వారు తమ షాప్ లో వస్త్రం తొ పాటు నాణ్యమైన చెర్ల కోళ్ల కూడా లభిస్తుందని మహమ్మద్ ఇలియాస్ బుఖారి తెలిపారు.

## జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధి కోసం అనేక

# సంస్కరణలు తీసుకొచ్చారు

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : జగ్జీవన్ రామ్ దేశాభివృాఎద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కొనియాడారు. శనివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సాయి నగర్ లో మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, 20వ డివిజన్ కార్పొరేటర్ బాలాజీ నాయక్ లు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృాఎషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాంబశివరెడ్డి, జలగం చంద్రయ్య, నిరుడు యాదగిరి, దశరథ్, మంజునాథ్, కుమార్ రెడ్డి, నాయకులు కురుమూర్తి, నర్సింగ్ రావు, బలరామ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్..బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మరవలేరని తె లంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరుగోండ సతీష్ బాబు పేర్కోన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా జమ్మిగడ్డ బిజెఆర్ కాలనీలో తాడురు గగన్ కుమార్ అద్వర్యంలో ఏర్పాటు కార్యక్రమానికి ఆయన హజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, రహీం,నర్సింహాచారి, రవినాయక్,దయానంద్, నాగేష్,అనిల్ కుమార్, శ్రీనివాస్,కాలనీ వాసులు శేఖర్,ఎల్లయ్య, మల్లేష్,శివ తదితరులు పాల్గోన్నారు.

## జూలై 21న టీ.అంజయ్యనగర్ బస్తీ ఎన్నికలు



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. ఈ నెల 21వ తేదీన రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని టీ.అంజయ్యనగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియోషన్ కమిటీకి ఎన్నికలు నిర్వహించనునట్లు ఎన్నికలు నిర్వహిస్తున్న వైవీఆర్ లా అసోసియేట్స్ ప్రతినిధి అడ్వకేట్ వినయ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఆసక్తి ఉన్న వారు ఈ నెల 8,9 తేదిలలో ఉదయం 10 నుండి సాయత్రం 4 గంటల వరకు బస్తీలోని శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద నామినేషన్లు సమర్పించాలి లేని యడల 9వ తేది రాత్రి వరకు తమ నామినేషన్ పత్రాలను ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌లో వేయాలి, 10 తేది ఉదయం 10 నుండి 4 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ చేసుకొను అవకాశం ఉంటుంది. నామినేషన్ల పరిశీలన అనంతరం 12 తేది అభ్యర్థులను ప్రకటించి 21వ తేది ఆదివారం ఉదయం 8 నుండి 3 గంటల వరకు సాక్షనికంగా ఉన్న బ్రిలియంట్ హైస్కూల్‌లో ఓటింగ్ నిర్వహించడం జరుగుతుంది సాయంత్రం 4 గంటల నుండి కౌటింగ్ ప్రారంభించి ఫలితాలను వెంటనే ప్రకటిస్తామని తెలియజేస్తు నోటీఫికేషన్ విడుదల చేశారు.

# పాలనలో సమర్ధుడు జగ్జీవన్ రామ్

## నిజాం కళాశాలలో బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిజాం కళాశాలలో నిర్వహించారు.

బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఎనలేనివి అని పేర్కొన్నారు. ఆనాటి ప్రధానమంత్రి నెహ్రూ కు తోడుగా ఉంటూ సమర్ధవంతమైన పాలనను అందించడంలో బాబు జగ్జీవన్ రామ్ కృషి చేశారని కొనియాడారు. అంతేకాకుండా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, అభ్యున్నతి కోసం బాబూ జగ్జీవన్ రామ్ నిరంతరం కృషి చేశారని చెప్పారు. బాబు జగ్జీవన్ బాటలో ముందుకు సాగుతూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు కుమార్, బీసీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ చిన్నాల వెంకటేశ్వర్లు, వార్డెన్ మార్కండేయ, ప్రోగ్రామర్ యాదగిరి, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి




నిజాంపేట్ మేజర్ న్యూస్ : వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ ఈశ్వర్ విల్లాస్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ తో ఈ వర్షాకాలంలో రానున్న సమస్యలను గురించి సమావేశమై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు అధికారులు అంత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ వర్షాకాలంలో ప్రజలకు డ్రైనేజీ వల్ల కానీ, విద్యుత్ వల్ల కాని, మంచినీటి వల్ల కానీ ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, మహిపాల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు అర్పించిన కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : మాజీ ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ఘన నివాళులు అర్పించారు. శనివారం మాజీ ఉప ప్రధాని మాజీ కేంద్రమంత్రి స్వాతంత్ర సమరయోధులు బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బాబు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగజ్జివన్ రామ్ కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కొరకు కార్మికుల సంక్షేమం కొరకు ఆయన ఎంతగానో కృషి చేశారని అన్నారు. స్వాతంత్రోద్యమంలో కూడా క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు



ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు రషీద్, పరుశురాం గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి : డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు డిప్యూటీ మేయర్ కార్యాలయంలో ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. అనంతరం జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని కలిసి వారి కుమార్తె వివాహ వేడుకకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.



బాబు జగ్జీవన్ రామ్ 38 వర్ధంతి సందర్భంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ఎల్.బి.నగర్ కామినేని హాస్పిటల్ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆడాల రమేష్,ఆనంతుల రాజిరెడ్డి,తూర్పాటి చిరంజీవి,నర్సింహా,ఉమమహేశ్వర్,జోగు రాములు,జగన్,యాదగిరి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

## ముస్లిం కవిత్వం 'దర్ద్' ఆవిష్కరణ నేడు..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః మూలవాసి ముస్లీం కవిత్వం 'దర్ద్' ఆవిష్కరణ సభ బాగ్‌లింగంపలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేడు జూలై7న ఆదివారం సా.6గం.లకు నిర్వహిస్తున్నారు. నస్రీన్ ఖాన్, యాకూబ్, అంబటి సురేంద్రరాజు, జి.లక్ష్మి నరసయ్య, సామిడి జగన్‌రెడ్డి, మెర్సీమార్గరేట్, పసునూరి రవీందర్, శ్రీరామ్ పుప్పాల,స్కైబాబా లు అతిథులుగా పాల్గొంటున్నారు. హర్యాలీ ముస్లీం రచయతల వేదిక,బహుజన్ రైటర్స్ ఫోరమ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.



# 2 నాటికల ప్రదర్శన



ముషీరాబాద్‌ఓ/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః . తెలుగు భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో 'రవి అండ్ రవి ఆర్ట్స్'(65వ వార్షికోత్సవం) ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో 2 నాటికలు,'శ్రీ శివసంకల్పమస్తు 'పుస్తకావిష్కరణజరిగింది. డా.డి.విజయభాస్కర్, శంకరనారాయణ, లంకాలక్ష్మీనారాయణ, ఏ.శైలం, తటాకం పద్మ నారాయణ శర్మ,ఎం.ప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. మాడుగుల వేంకట కృష్ణమోహన్ రచించిన ' సుప్రభాతం'(1230ప్రదర్శన),స్నేహమేరా శాశ్వితం -నాటికలను ప్రదర్శించారు.ఐరేని రమేశ్‌గౌడ్, డా.చిలుక భాస్కర్, ఆకెళ్ళ గోపాలకృష్ణ, తేజోమూర్తుల మురళి, వెంకటేశ్వరరావులను ఆత్మీయంగా సత్కరించారు. ఉద్దిమర్రి రమేశ్ పాల్గొన్నారు. కళ కళ కోసం కాదు ప్రజల కోసం-అనే నినాదంతో ఈ రంగస్థలాన్ని ముందుకు తీసుకుపోతున్నట్లు రక్తకన్నీరు నాగభూషణం బళ్ళారి రాఘవ పుర స్కారాల గ్రహీత మాడుగుల వేంకట కృష్ణమోహన్ పేర్కొన్నారు.

## బీసీల స్కాలర్‌షిప్ సంఖ్య 3 వందల నుంచి 3 వేలకు పెంచాలి

**బీసీల సంక్షేమం కోసం 20 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెట్టాలి**
**మంత్రి పొన్నంకు వినతి పత్రం అందించిన తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షులు దుర్గయ్య గౌడ్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :మహాత్మ జ్యోతిరావు పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ (విదేశీ విద్య) కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇస్తున్న స్కాలర్ షిప్ 3 వందల నుంచి 3 వేల వరకు అందించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య అధ్యక్షులు ఎస్ దుర్గ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచాల యుగేందర్ గౌడ్ తో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శనివారం మినిస్టర్ కోటర్స్ లో కలిసి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.అదేవిధంగా బీసీ విద్యార్థుల పెండిగ్ స్కాలర్ షిప్స్ 5 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని ,బిసిల సంక్షేమం కోసం 20 వేల కోట్లతో బీసీ సబ్ ప్లాన్ తీసుకు రావాలని,మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల సంఖ్య పెంచాలని,బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యా,పౌష్టికాహారం అందించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సమాఖ్య తరుపున మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి సాధ్య మైనంత వరకు పెంచే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జి 123 జయంతి వేడుకలు



అల్లాపూర్, మేజర్ న్యూస్ : జనసంఘ వ్యవస్థాపకులు పూజ్యులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా శనివారం అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానంద నగర్ కాలనీలో గల స్వామి వివేకానంద చౌ రస్తాలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఈ సత్యనారాయణ, దామోదర్ నేత, సుదర్శన్ ముదిరాజ్ వెంకటరామిరెడ్డి, శ్రీనివాస్ నార్లపురం శ్రీనివాస్, వెంకట రెడ్డి, నాగరాజు జిత్తు లాల్ సింగ్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా వెటర్నరీ ఆసుపత్రిలో వరల్డ్ జునోసిస్ డే

● ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్ పంపిణీ ● ప్రారంభించిన వెటర్నరీ, హస్బెండరీ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ డా. బి గోపి ఐఏఎస్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నారాయణగూడ లోని సూపర్ స్పెషాలిటీ వెటర్నరీ హాస్పటల్లో వరల్డ్ జునోసిస్ డే ను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెటర్నరీ, హస్బెండరీ డిపార్ట్మెంట్ డైరెక్టర్ డాక్టర్ బి గోపి పాల్గొని ప్రారంభించారు. తన చేతులు మీదుగా పలు పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాక్సిన్ వేయించాలని విజ్ఞప్తి చేశారు. అతి భయంకరమైన రేబిస్ వ్యాధికి మందు లేదని నివారణ మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు. పెంపుడు జంతువుల పై ప్రేమ చూపే ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ వేయించాలని అన్నారు. ఉచితంగా అందజేస్తున్న ఈ వ్యాక్సిన్ను అందిస్తున్న ఇండియన్ ఇమ్యునోలాజికల్ లిమిటెడ్ వారికి అభినందనలు తెలిపారు. ప్రతి సంవత్సరం జూలై 6న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం గొప్ప విశేషమని అన్నారు. చివరగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మధుసూదన్ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ పి వెంకటేశ్వర్లు , ఇండియన్ ఇమ్యునోలాజికల్ లిమిటెడ్ చీఫ్ మేనేజర్ డాక్టర్ ఉదయ్ శంకర్, వైద్యులు డాక్టర్ విద్యానంద గౌడ్ ,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# అర్చక , ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో వీడ్కోలు వేడుక



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేవాలయ శాఖ మంత్రి కొండ సురేఖను తెలంగాణ దేవాలయ అర్చక ,ఉద్యోగ జేఏసీ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మంత్రిని గతంలో దేవాదాయ శాఖ కమిషనర్ గా పనిచేసిన ఐఏఎస్, అనిల్ కుమార్ మరియు దేవాదాయ శాఖ కార్యాలయంలో స్థపతిగా పనిచేసి రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న వేలు అనంత చారీ లను సత్కరించేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రెవిన్యూ, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, ప్రస్తుత దేవాదాయ కమిషనర్ హనుమంతరావు లను సైతం కలిసి ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా విజ్ఞప్తి చేశారు. మంత్రి సురేఖ, సంబంధిత ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ లు తగిన తేదీని నిర్ణయిస్తే ఆరోజు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించేందుకు తమ సిద్ధంగా ఉన్నట్లు వారికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, అర్చక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి, కన్వీనర్ రవీందచ్రార్యులు, అర్చక అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్రల చంద్రశేఖర్ శర్మ ,ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జేఏసీ చైర్మన్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను భారతదేశం నిరంతరం గుర్తించుకుంటుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఖైరతాబాద్ మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం బిజెపి నగర కార్యాలయంలో నిర్వహించిన డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలకు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతీయ జనసంఘ్ ను స్థాపించి ప్రజల కోసం, దేశం కోసం పని చేశారని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా గౌతమ్ రావు మాట్లాడుతూ.. నేడు బిజెపి ఈ స్థాయిలో ఉండడానికి కారణం శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సిద్ధాంతాలేనని ఆయన ప్రశంసించారు. ఆయన ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చెయ్యాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు ఆనంద్ గౌడ్, కృష్ణ గౌడ్, వినోద్ యాదవ్, యశ్వంత్, రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్, అనంత లక్ష్మి, నంద కిషోర్, వనం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గొప్ప సంఘ సేవకర్త శ్యామ ప్రసాద్ ముఖర్జీ : రచ్చ చక్రధర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : గొప్ప సంఘ సేవకర్త శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని, డాక్టర్ ముఖర్జీ భారతదేశ ఐక్యత, పురోగతి కోసం తన జీవితాన్ని అంకితం చేశారని రచ్చ చక్రధర్ అన్నారు. శనివారం త్యాగశీలి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26 వ డివిజన్ లో రచ్చ చక్రధర్ అధ్యర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కన్వీనర్ శేఖర్ యాదవ్, పార్లమెంట్ కో కన్వీనర్ ఎం ఎస్ రాజు, నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ కార్యదర్శి బిక్షపతి యాదవ్, బీజేపీ నాయకులు అశోక్, సుబ్బారావు, పద్మ ప్రసాద్, సచిన్, బాబూ చౌదరి, ఈశ్వర్, సుజాత, కాలనీ వాసులు వేణు కొండా, సత్య, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పి.జె.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఖైరతాబాద్ డివిజన్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ (రాజ్ భవన్)లో పి.జే. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ.జె.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ఖైరతాబాద్ డివిజన్) విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ శ్రీ, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వారాహి నవరాత్రుల ఉత్సవాలను ప్రారంభించిన కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నేటి నుంచి 15 తారీకు వరకు జరిగే ఆషాడ మాస వారాహి నవరాత్రులు భాగంగా నిజాంపేటలో వెలిసిన కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆలయ ధర్మకర్త కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి దంపతులు శనివారం అమ్మవారి ఉత్సవాల్ని ప్రారంభించారు. వారాహి అవతారంలో ఉన్నటువంటి అమ్మవారిని ప్రజలు శాంతి సుఖాలతో వర్ధిల్లాలని వారు ప్రార్థించారు. తదనంతరం అమ్మవారి మూలమంత్ర హోమాన్ని జరిపించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ చార్యులు, గ్రామ పెద్దలు కొలన్ నరసింహారెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కెఆర్ సిఆర్ కాలనీలో ఉచిత ఆరోగ్య శిబిరం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : తార సంస్థ నిర్వాహకులు, కరణం గణేష్ ఆధ్వర్యంలో చందానగర్ మెడికవర్ హాస్పిటల్స్, జెపి నగర్ శ్రీ క్లినిక్ సంయుక్తంగా బాచుపల్లి కెఆర్ సిఆర్ కాలనీ, రోడ్ నెంబర్ 4లో సాయి తరంగిణి అపార్ట్మెంట్స్ నందు ఆదివారం ఉదయం 9 గంటల నుండి రెండు గంటల వరకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు కరణం గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత హెల్త్ క్యాంపులో గైనకాలజిస్ట్, కార్డియాలజీ, డెంటల్, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాల కోసం 7997447779 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవలసినదిగా తెలియజేశారు.

# నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఎండ్ ఆఫ్ సీజన్ సేల్

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ రానే వచ్చింది. నెక్సస్ హైదరాబాద్ మాల్లో ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉండే ఈ వైబ్ చెక్ సేల్లో 50 పైగా బ్రాండ్లపై ఫ్లాట్ 50 శాతం తగ్గింపు కలదు. ఆగస్టు 15 వరకు 60 శాతం వరకు తగ్గింపు ఆఫర్ కూడా ఉంది. ఈ ఆఫర్లు ఫ్యాషన్, పాదరక్షలు, ఉపకరణాలు, సౌందర్య ఉత్పత్తులపై ఉంది. నెక్సస్ వన్ యాప్ ద్వారా రివార్డులు కూడా కలవు. దీని ప్రత్యేకత ఏమిటంటే.. గ్రౌండ్ జీరో సెటప్, ఇందులో ఐదు ప్రత్యేకమైన పాప్ అప్ స్టోర్లు ఉన్నాయి. ఈ స్టోర్లో ప్రధాన ఫ్యాషన్ బ్రాండ్ల నుంచి లేటెస్ట్ ట్రెండ్ను ప్రదర్శిస్తారు. దుకాణదారులకు ఈ సీజన్లో అత్యుత్తమ వస్తువులను సరసమైన ధరలకు కొనుగోలు చేసే అవకాశాన్ని అందిస్తాయి. ఇది ఫ్యాషన్ ఔత్సాహికులకు సరైన గమ్యస్థానంగా ఉంటుంది. ఎండ్ ఆఫ్ సీజన్ సేల్ అనేది వార్డ్రోబ్ను అప్డేట్ చేయాలనుకునే వారికి ఒక అవకాశమని చెప్పొచ్చు. కొత్త ఉత్పత్తులతో పాటు షాపింగ్ని ఆస్వాదించాలని చూస్తున్న ఎవరికైనా ఉత్తేజకరమైన విషయమే. ఈ ఆఫర్లను ఎవరూ మిస్ కాకండి, ఎన్నో వెరైటీలు, సరసమైన ధరలకు లభిస్తున్నాయి. ఈరోజే మాల్ను సందర్శించండి.



బాబు జగ్జీవన్ రావు 38వ వర్ధంతినీ పురస్కరించుకొని శనివారం చంపాపేట్ లోనీ అంబెడ్కర్ వాడ లో బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు అర్పించిన చంపాపేట్ మాజీ కార్పొరేటర్ సామ రమణ రెడ్డి, సంజన్న, సతీష్ మరియు ఇతరులు. కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్

# మర్యాదపూర్వక కలయిక



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మేయర్ విజయలక్ష్మి ,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లను సైతం కలిసి హిమాయత్ నగర్ లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు.

# జిహెచ్ఎంసి ఎదుట బిజెపి కార్పోరేటర్ల నిరసన

**● కార్యక్రమంలో పాల్గొన్న బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ● కాలయాపన తప్ప ప్రజా సమస్యలపై స్పందన లేదు ● కాంగ్రెస్ - బిఆర్ఎస్ ప్రభుత్వాలు దొందూ దొందె అన్న మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః జిహెచ్ ఎమ్‌సి కౌన్సిల్ సమావేశం సందర్భంగా ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తు నల్ల కండువాలతో బిజెపి కార్పోరేటర్లు జిహెచ్ఎమ్‌సి కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రజా సమస్యల పట్ల కాంగ్రె స్ – బిఆర్ఎస్ రెండు ప్రభుత్వాలు కాలయాపన తప్ప ప్రజా సమస్యల గురించి చేసిందేమి లేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఆరు నెలలు గడుస్తున్నా కూడ కనీసం కాలనీలలో ఒక స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పొంగి ప్రజలు అనారోగ్య బారిన పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇంత వరకు ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని వాపోయారు. కౌన్సిల్‌సమావేశంలో స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేసినప్పటికి ఏనాడు బిజెపి కార్పోరేటర్ల అభిప్రాయం స్వీకరించలేదని, కేవలం యంఐయం, బిఆర్ఎస్,కాంగ్రెస్ కార్పోరేటర్లు ఉన్న చోట మాత్రమే ప్రజా సమస్యలు స్వీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. పేరుకే విశ్వనగరంలో ఉందని శానిటేషన్ సమస్య విషయంలో తీవ్ర ఇబ్బందులు ఉన్నాయన్నారు. వరద నీటి కాలువలు లేక పోవడం, గతంలో వరద నీటి కాలువల పనులు కూడా పూర్తికాక పోవడంతో వర్షాలు పడినప్పుడల్లా వరద నీరు రోడ్లపై ప్రవహిస్తు ప్రజలు చాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా మొద్దు లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ ప్రాంతంలోని డివిజన్‌లలో ప్రజల నుండి టాక్స్‌లు వసూలు చేస్తు అభివృద్దిని మాత్రం పాతబస్తీలో చేస్తున్నారంటు విమర్శించారు.

## యు.పి.ఏస్సీ ఓఎంఆర్ ఆధారిత పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి : అదనపు కలెక్టర్ ఈ. వెంకటాచారి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఓఎంఆర్ ఆధారిత పరీక్షలను పకడ్బందిగా ,ప్రశాంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (పూర్తి అదనపు బాధ్యతలు) ఈ. వెంకటాచారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జూలై,7వ తేదిన ఆదివారం నిర్వహించు యూపిఏస్సీ ఓఎంఆర్ ఆధారిత ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పర్సనల్ అసిస్టెంట్, ఏంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్,నర్సింగ్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై నిర్వహించిన కో–ఆర్డినేటింగ్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్‌సి ఓఎంఆర్ ఆధారిత పరీక్షలను ప్రశాంత వాతావర ణంలో,పారదర్శకంగా నిర్వహించా లన్నారు. జూలై,7వ తేదిన ఆదివారం జిల్లాలోని 37 సెంటర్లలో ఉదయం 9.30 గంటలనుంచి 11.30 గంటలవరకు, జనరల్ ఏబిలిటీ టెస్ట్ మధ్యాహ్నం 2.00 గంటలనుంచి 4.00 గంటలవరకు నర్సింగ్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. యూపిఏస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షలను నిర్వహించాలని అధికారులను ఆదేశిం చారు. బల్దియా అధికారులు పరీక్ష కేంద్రాలను పరిశుభ్రంగా ఉండేలా కేంద్రాలను ఉదయం, సాయంత్రం పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని,పరీక్ష ప్రారంభానికి ముందు ఉదయం,సాయంత్రం 30 నిమిషాల ముందే పరీక్ష



కేంద్రం గేట్‌ను మూసి వేయడం జరుగుతుం దన్నారు. అభ్యర్థులు ఈ అడ్మిట్ కార్డుతో ముందు గానే పరీక్ష కేంద్రానికి హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యుపిఏస్‌సి ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ ,స్టేట్ లెవల్ అబ్జర్వర్,పరీక్షల నిర్వహణకు 37 మంది సూపర్‌వైజర్లు, 37 మంది స్థానిక తనిఖీ అధికారులు,9మంది రూట్ ఆఫీసర్లు, కో–ఆర్డినేటింగ్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ లో సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబును కలిసి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ తెలిపారు. హస్తినాపురం డివిజన్ సమీపంలోని టీ కే ఆర్ విద్యాసంస్థల్లో మాజీ ఎమ్మెల్యే తీగల కృాఎష్ణారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి, హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తో కలిసి మధుయాష్కి గౌడ్ హస్తినాపురం డివిజన్ లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రధానంగా రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని, డ్రైనేజ్ సమస్యలు పరిష్కరించడానికి ఇతర సమస్యలపై పూర్తిగా చర్చించి అట్టి సమస్యలను పరిష్కరించడానికి నిధులు కేటాయించాలని రంగారెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్ బాబును త్వరలో కలవనున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రధాన సమస్యలన్నిటిని మంత్రి దృా ఎష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రత్యేకంగా హస్తినాపురం డివిజన్ లో నెలకొన్న ప్రధాన సమస్యలన్నిటిని పరిష్కరించనున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో రోడ్ల నిర్మాణం డ్రైనేజీల నిర్మాణం నూతన కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సమస్యలన్నిటిని కార్పొరేటర్ సుజాత నాయక్ వారి దృాఎష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి బుర్ర జగన్ రెడ్డి లోహిత్ రెడ్డి రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను రెచ్చగొట్టి వారి జీవితాలను ఆగం చేయొద్దు

**మొదటి పేజి తరువాయి :**ఆతర్వాత అసెంబ్లీ సాక్షిగా ఇంటికో ఉద్యోగం ఇవ్వడం కుదరదని మాట మార్చిన చరిత్ర కేసిఆర్ ది అన్నారు. తన 10 సంవత్సరాల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడో చెప్పాలన్నారు. ఉద్యోగాల ఖాళీల గుర్తింపు కోసం నియమించిన ఐఏఎస్ కమిటి సుమారు మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఇచ్చిన నివేదికను కూడా పక్కన పెట్టాడని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోఢీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోఢీ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. ఉద్యోగాల భర్తీ విషయంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు కాంగ్రెస్‌ను ప్రశ్నించే అర్హత లేదని ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాజకీయ ఉనికి కోసం యువతను మరోసారి బలిచేస్తారా అని ప్రశ్నించారు. వారితో దీక్షలు, ఆంధోళనలు చేయిస్తూ తెర వెనుక బీఆర్ఎస్ పెద్దలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

ఆ నిరసనలలో నిరుద్యోగుల కంటే ఎక్కువ బీఆర్ఎస్ శ్రేణులే ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఉద్యోగాల కోసం ఇప్పటికే నోటిఫికేషన్లు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే 28,942 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారని తెలిపారు. కోర్టు కేసులను ఛేదించి గ్రూప్ -1, డిఎస్సీ, గ్రూప్ 2, ఆర్టీసిలలలో నియామకాల కోసం ఇప్పటికే పరీక్షల నిర్వహణకు సంబందించిన ప్రక్రియ జరుగుతున్న విషయం తెలిసిందేనని యాష్కి గుర్తు చేశారు. మరోసారి బీఆర్ఎస్ ఉచ్చులో యువత పడొద్దని సూచించారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం చేపడుతు ందని వివరించారు.

## ఘనంగా దివంగత మాజు ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి




ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134, డివిజనలోని ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, అనగారిన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో దళిత రత్న శ్రీ గంపల రాజయ్య గారి ఆధ్వర్యం లోదివంగత మాజీ ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 38 వర్ధంతి సందర్భముగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఆయన చేసిన మంచి పనుల, సేవలను కొనియాడటం జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సి. ఎల్.. యాదగిరి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ బాల్ రాజు , దప్పు ఆనంద్, ఐలయ్య, రామకృాఎష్ణ, ఎల్లమయ్య .తదితరులు పాల్గొన్నారు. సంఘం కొరకు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయిస్తున్నటువంటి పెద్దలకు అందరికీ అంబేద్కర్ యువజన సంఘం తరఫున మా ప్రత్యేక ధన్యవాదాలు, జై భీమ్ లు తెలలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్,.బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సంధర్భంగా మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలి వద్ద గల విగ్రహానికి స్థానిక కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గోన్నారు.

## భూదేవి నగర్ రైల్వే స్టేషన్‌కు రోడ్డు సౌకర్యమేది?!

**మొదటి పేజి తరువాయి :**ఉత్తరం దిశ నుండి వెంకటాపురం చిత్తారయ్య నగర్ కాలనీ లో నుంచి కాలనీ రోడ్డు ఉంది, దక్షిణం దిశ భూదేవి నగర్ ఉంది అటుపక్క అసలు రైల్వే గేట్ లేదు రాజీవ్ నగర్, టెలికం కాలనీ, ఇందిరానగర్, సుభాష్ నగర్ తదితర కాలనీవాసులు రైల్వే స్టేషన్ కు రావాలంటే బ్రిడ్జి కిందికి వెళ్లి వెంకటాపురం నుంచి చిత్తరయ్య కాలనీ నుంచి స్టేషన్లోకి రావాలి. దాదావు ఒక కిలోమీటర్ తిరిగి రావాల్సి ఉంది ఈ కాలనీవాసులు స్టేషన్ లోకి రావాలంటే రైల్వే అదికారులు దారులు చొరవ చూపి ప్రయానికులకు రోడ్డు సౌకర్యం కాలోయించేందుకు చర్యలు చేపట్టి సమస్య ను పరీక్షకరించాలని స్థానికులు కోరుతున్నారు. రైల్వే స్టేషన్ లో ఒకపక్క ప్లాట్ ఫారం లో అన్ని పిచ్చి మొక్కలు పేరిగాయి. భూదేవి నగర్ వైపు రైల్వే ప్రహరీ గోడ అనుకొని దాదావుగా ఒక కిలోమీటర్ పొడుగు గుడిసెలు ఉన్నాయి వీరికి అల్వాల్ మున్సిపాలిటీ వారు వేసిన పబ్లిక్ టా యిలేట్స్ ఉన్న రైల్వే కట్ట పైన, స్టేషన్ చుటుప్రక్కల బహిర్ భూమికి వెళ్ళుతారు, ఇవ్వన్నీ దాటు కుంటు గుడిసెల పక్క సందులలో నుండి రైల్వే స్టేషన్ కు రావాలంటే ఎంతో ఇబ్బంది అవుతుంది. స్టేషన్ కు దారులు వేయాలని, అక్కడ ఉన్న పిచ్చి చెట్లను కోటి వేయాలని గద్దర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ (ఏ – బ్లాక్) డిమాండ్ చేస్తున్నా యి. రైల్వే అధికారులు సమస్యలపై స్పందించకుంటే పెద్దఎత్తున ప్రజలను కదిలించి ఆదోళనలు, దర్నాలు, చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమం లో అణగారిన ప్రజా హక్కుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి, సి. యల్. యాదగిరి, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి అద్యక్షులు, గద్దర్ అభిమా నుల సంఘం. శివ శంకర్ సీని యర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః 2023 ఐ.ఏ.ఎస్.బ్యాచ్‌కు చెందిన పలువురు ఐ.ఏ.ఎస్. అధికారులు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సర్వే శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ

## నియోజకవర్గాల అభివృద్ధికి సహకరించాలని వినతి

### మంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ, కేపీ వివేకానంద, మర్రి రాజశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, బండారు లక్ష్మారెడ్డి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శనివారం కలిశారు. ఈ మేరకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డి, ఎల్బీ నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందలు మంత్రిని కలిశారు. నియోజకవర్గాల్లో అభివృాఎద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృాఎద్ధి పనులు ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు అందించారు ఎమ్మెల్యేలు. జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నుంచి జీహెచ్ఎంసీకి నిధులు ఇవ్వలేదన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులకై నిధులు మంజూరు చేయాలని కోరారు, వర్షాల వల్ల దెబ్బ తిన్న రోడ్ల ను వునరుద్ధరించాలని, నిధులు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి అభివృాఎద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ మంత్రిని కోరారు. ఎమ్మెల్యే ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందన్నారు. తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు.

## మహానగర ప్రజలపై ప్రభుత్వం కక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తోంది : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద




కొంపల్లి మేజర్ న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర ప్రజలపై కక్ష్యపూరిత వైఖరి అవలంబిస్తూ నగరాభివృాఎద్ధిని విస్మరించిందన్నారు. ఈ ప్రభుత్వం ఎంతసేవు ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను చేర్చుకొని రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు కానీ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. హైదరాబాద్ మహానగర పరిధిలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గెలవలేదని, మొత్తం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, గెలవడంతో నగరాభివృాఎద్ధిని గాలికి వదిలేశారని అన్నారు. కానీ ప్రభుత్వం గుర్తించాల్సింది ఏమిటంటే తెలంగాణకు హైదరాబాద్ గుండెకాయవంటిదని, హైదరాబాద్ మహానగర అభివృాఎద్దే రాష్ట్రాభివృాఎద్ధిపై తప్పక ప్రభావం చూవుతుందన్నారు. కనీస మెజారిటీ సంఖ్య లేకుండానే మేయర్, డిప్యూటీ మేయర్లను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వం తప్పుడు సాంప్రదాయానికి తెరలేపిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం రాజకీయాలను పక్కకు పెట్టి అభివృాఎద్ధిపై దృాఎష్టి సాధించకుంటే రానున్న రోజుల్లో అన్ని వేదికలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అది ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులుగా మా బాధ్యత అని అన్నారు.

# ఘనంగా హెూటల్ విష్ణుశ్రీలో బిర్యానీ ఫెస్టివల్

## కుటుంబ సభ్యులతో హాజరైన నటుడు పృథ్వీరాజ్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: గత కొన్ని దశాబ్దాలుగా కోనసీమలో అత్యంత విజయవంతంగా కోనసీమ అమలాపురంలో కొనసాగుతున్న హోటల్ విష్ణుశ్రీ గత సంవత్సరం హైదరాబాద్‌లో కెబిహెచ్‌బి కాలనీలో ప్రారంభమైన విషయం తెలిసిందే. ప్రారంభం నాటి నుండి అత్యధిక కస్టమర్లతో విజయవంతంగా కొనసాగుతున్న హోటల్ విష్ణుశ్రీలో గత రెండు రోజులుగా బిర్యానీ ఫెస్టివల్ 150 రకాల పైచిలుకు ఐటమ్స్‌తో అత్యంత ప్రీతికరమైన రుచులతో అత్యంత నాణ్యమైన బిర్యానీలు కస్టమర్లకు అందుబా టులో ఉన్నాయి. ఈ బిర్యానీ ఫెస్టివల్ పురస్కరిం చుకొని నటుడు పృథ్వీరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. దీనిలో భాగంగా పలు రకాల బిర్యానీలను రుచి చూసి ఆస్వాదించి సరసమైన ధరలలో నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించడంలో హోటల్ విష్ణుశ్రీ నగరంలోనే ముందుంటుందని కొనియా డారు. ఈ ఫెస్టివల్‌లో పాల్గొన్న అనేక మంది వినియోగదారులు హోటల్ విష్ణుశ్రీ అందిస్తున్న రుచులను ఆస్వాదించి ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు సెలబ్రి టీలతో పాటు అనేక మంది వినియోగదారులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేసినందుకు హోటల్ విష్ణుశ్రీ యాజమాని నల్లా పవన్ సంతోషం వ్యక్తం చేశారు.

### జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌ను

# మంచి పట్టణంగా తీర్చిదిద్దుతాం

- డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్
- సంతోష్‌నగర్‌లో యూజీడీ పనులు ప్రారంభించిన డిప్యూటి మేయర్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ ను మంచి పట్టణంగా తీర్చిదిద్దుతామని డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కార్పోరేషన్‌లోని 8వ డివిజన్‌లోని సంతోష్‌నగర్ కాలనీలో కాలనీ వాసుల సొంత నిధులు, డిప్యూటి మేయర్ శ్రీనివాస్ సహకారంతో సుమారు 3 లక్షల వ్యయంతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగా డిప్యూటి మేయర్ మాట్లాడుతూ...జవహర్‌నగర్ అభివృద్దే తన లక్ష్యమన్నారు. పేదప్రజలు నివసిస్తున్న ప్రాంతాలను సమస్యలు లేకుండా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్పోరేషన్‌ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటునానని, వారి సమస్యలు తన దృష్టికి తీసుకవచ్చిన ప్రతిది పరిష్కరించనట్లు చెప్పారు. ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలని సూచించారు. కార్పోరేషన్ ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్దం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పోరేటర్ పానుగంటి బాబు, నాయకులు శ్రీమన్నారయణ, బాలు, నర్సింహులు, రమణప్ప, భారతి, పద్మ, కాలనీల ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

### బిఆర్ఎస్ కార్పొరేటర్లకు మైనంపల్లి

# విమర్శించే స్థాయి ఉందా

- బిఆర్ఎస్ కార్పొరేటర్లది మైనంపల్లి భిక్ష
- మైనంపల్లిని విమర్శిస్తే సహించేది లేదు
- మల్కాజ్‌గిరి అభివృద్ధి మైనంపల్లితోనే సాధ్యం
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు...



మల్కాజిగిరి మేజర్ న్యూస్: మైనంపల్లి అభివృాఎద్ధికి అడ్డుపడుతున్నాడు అంటే సహించేది లేదని మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. శనివారం ఆనంద్ బాగ్ మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో మైనంపల్లి హనుమంతరావు చేసిన అభివృాఎద్ధి తప్ప నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి చేయలేని నాయకులు మైనంపల్లి మీద బురదజల్లేందుకు తప్పుడు ఆరోపణలతో అభివృాఎద్ధికి అడ్డుపడుతున్నాడని ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడడం సరైనది కాదని ఇలాంటి తప్పుడు మాటలు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. గతంలో కాంట్రాక్టర్లకు బిల్లు రానప్పుడు మైనంపల్లి హనుమంతరావు అండగా నిలబడి బిల్లులు ఇప్పిస్తానని భరోసా ఇచ్చి అభివృాఎద్ధి పనులు చేపించారని మండిపడ్డారు. అలానే ఆర్టీసీ కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులకు కాంట్రాక్టర్ పనులు చేయకపోవడంతో భరోసా ఇచ్చి పనులు చేయమని చెప్పితే దానిని మేము చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఆర్టీసీ కాలనీ లో ఎమ్మెల్యేకు ప్రజల నుంచి జరిగిన నిరసనను దాడిగా చిత్రీకరించి మైనంపల్లి పై బురదల్లితే సహించమని అన్నారు. మైనంపల్లి పుణ్యాన గెలిచిన కార్పొరేటర్లు మైనంపల్లిని విమర్శిస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్, జి ఎన్ వి సతీష్ కుమార్, గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, బి కే శ్రీనివాస్, మోతే సాయికుమార్, సంతోష్ రాందాస్, వినోద్ యాదవ్, వైనాల ప్రవీణ్, హరి గౌడ్, వినయ్ గౌడ్, సానాది శంకర్, సురేష్ సింగ్, కన్నె మల్ల నాగరాజు ఇందిరా ప్రియదర్శిని, చెన్నారెడ్డి, గడప దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి ప్రొఫైల్స్ పారిశ్రామిక ఆల్-రౌండ్ పనితీరు అవార్డులలో ఎఫ్‌టిసిసిఐ ఎక్సలెన్స్ అవార్డు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పెద్ద పరిశ్రమల విభాగంలో పారిశ్రామిక ఆల్ రౌండ్ పనితీరు అవార్డులలోమహాలక్ష్మి ప్రొఫైల్స్ ఎఫ్‌టిసిసి ఎక్సలెన్స్ అవార్డును పొందింది. బనితా అగర్వాల్, సౌమ్య అగర్వాల్, శ్రీయా అగర్వాల్ శుక్రవారం రాత్రి రెడ్ హిల్స్‌లోని ఫెడరేషన్ హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లు రవి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 1959లో ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రీ-రోలింగ్ స్టీల్ మిల్లు ఇదే. 1995 లో, దక్షిణ భారతదేశంలో మొట్టమొదటి సన్న-ఎడల్పు స్ట్రిప్ మిల్లును ఏర్పాటు చేశారు. మొదటి నుండి ఎంపిఎల్ గ్రూప్ మెటల్ పరిశ్రమ కోసం అత్యుత్తమ ఉత్పత్తులను తయారు చేయడానికి కట్టుబడి ఉంది. అనుభవజ్ఞులైన, అంకితభావం కలిగిన నాయకుల బృందంతో, కంపెనీ ఎంపిఎల్ గ్రూప్ క్రింద లాభాలను ఆర్జించే సంస్థగా ఉద్భవించింది. దేశ అవసరాలకు ఇనుము, ఉక్కు పరిష్కారాలను అందించడానికి కట్టుబడి ఉందని బనిత్యా అగర్వాల్ చెప్పారు. ప్రస్తుతం కంపెనీలో 1500 మంది వ్యక్తులను ప్రత్యక్షంగా, దాదాపు 10,000 మందిని వివిధ సామర్థ్యాలలో పరోక్షంగా పనిచేస్తున్నారు. 1996లో ఎంఎస్ మహాలక్ష్మి ప్రొఫైల్స్ ప్రై. లిమిటెడ్ హాట్ రోల్డ్ స్ట్రిప్స్/ఫ్లాట్స్ ఉత్పత్తి చేసే కంపెనీగా తన ప్రయాణాన్ని ప్రారంభిం చింది. ఒక ఉత్పత్తిగా, ఇది ఎంఎస్ తయారీలో బహుళ అప్లికేషన్లను కలిగి ఉందని మిసెస్ సౌమ్యఅగర్వాల్‌తెలిపారు. ఈ అవార్డు మా కంపెనీ యొక్క అసాధారణమైన పనితీరు, అంకితభావం, తిరుగులేని నిబద్ధతకు శక్తివంతమైన నిదర్శనం. ఇది మా అద్భుతమైన బృందం యొక్క సమిష్టి కృషి, అవిశ్రాంత ప్రయత్నాలను ప్రతిబింబిస్తుంది, ప్రత్యేకించి సాధికారతకు ప్రతీక అయిన మహిళా సభ్యులు బనిత, సౌమ్య, శ్రీయ అన్నారు. నేటి అవార్డు మన పరిశ్రమలో రాణించాలనే మా నిబద్ధతకు నిదర్శనం! మా వ్యవస్థాపకుడు లెఫ్టినెంట్ శ్రీ మోహన్‌లాల్‌జీ అగర్వాల్ దార్శనికత మమ్మల్ని ఈ రోజు మనం ఎలా ఉండేలా తీర్చిదిద్దిందని, ఆయన అనుసరించిన నైతిక విలువలు, సూత్రా లను కొనసాగిస్తుందని చెప్పడానికి మేము గర్విస్తున్నాము అని వారు తెలిపారు.

## ముప్పాసుబ్బయ్య ఇకలేరు

**సామాన్యుడిగా ప్రారంభమై ప్రశ్నించే గొంతుకగా నిజాయితీకి నిలువెత్తు సాక్ష్యం ఆరో పేజీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకునిగా సమాజంలో తనకంటూ ప్రత్యేక పాత్ర**



కె.పి.హెచ్.బి. కాలనీ మేజర్ న్యూస్: మంచికి మారుపేరు మంచిని ఆస్వాదించే మంచితనం పరుల మేలు కోరే అజాత శత్రువు ముప్పా సుబ్బయ్య శనివారం రాత్రి 7:30 గంటల సమయంలో తుది శ్వాస విడిచారు. ప్రకాశం జిల్లాలో పుట్టి పెరిగి ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో సెటిల్ అయిన ముప్పా సుబ్బయ్య సమాజం కోసం సమాజ హితం కోసం ఎంతగానో పనిచేశారు సామాజిక ఉద్యమాలతో పాటు స్థానిక సమస్యలను పరిష్కరించాలని హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆరో పేజీలో ఆయన చేసిన కార్యక్రమాలు చరిత్రలో సుస్థిరంగా మిగిలాయి. అయితే వ్యాపార రీత్యా బిల్డర్ గా ఆయన ముప్పా సుబ్బయ్య హైదరాబాద్ వెజ్జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ను స్థాపించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ముప్పా సుబ్బయ్య తిరిగిరాని అనంత లోకాలకు వెళ్లారు. ఆయన మరణం పట్ల పలువురు సామాజికవేత్తలు మేధావులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని ప్రకటించారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి

### వర్కర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాయ బండి పాండురంగాచారి



హైదరాబాద్ ,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని ,వర్కర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాయ బండి పాండురంగాచారి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని కొత్తపేట చౌరస్తా వద్ద ,వర్కర్స్ పార్టీ ఆధ్వర్యం లో నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ పాల్గొని మాట్లాడుతూ,గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ జయశంకర్ ను జాతిపితగా ప్రకటించక పోవడం నిర్లక్ష్యం చేశారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా జయశంకర్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి మాట్లాడుతూ,తెలంగాణ అంటే జయశంకర్, జై శంకర్ అంటే తెలంగాణ అని, ఉపాధ్యాయుని నుంచి ఉద్యమ కారణంగా తెలంగాణ కోసం నీళ్లు నిధులు నియామకాలు కావాలని ఆనాడే ఉద్యమానికి నాంది పలికి, తెలంగాణ కోసమే జీవించిన ప్రొఫెసర్ జయ శంకర్ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు బీరకాయల మధుసూధన్, కంఠం సైదులు వెంకటరెడ్డి జెఎసి చైర్మన్ కోలా జనార్ధన్, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి ఘోర శ్యాంసుందర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు

## గన్ ఫౌండ్రీలో ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బిజెపి వ్యవస్థాపక మహానేత శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదిన వేడుకలను డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ, డివిజన్ భారతీయ జనతా పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జె పీ నడ్డా పిలుపుమేరకు రోగులకు పండ్లు, మొక్కలు నాటి ఆయనకు నివాళులు అర్పించారు. కింగ్ కోఠి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రాజేందన్రాథ్ చేతుల మీదుగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం జాతీయ అధ్యక్షునీ ప్రత్యేక పిలుపుమేరకు.. ప్రతి కార్యకర్త ఒక మొక్కను నాటాలనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కను నాటారు. ఆ మొక్కకు ఓ ముఖ్య కార్యకర్త తల్లి పేరు పెట్టి, సమాజానికి ఉపయోగపడేలా పెంచి పెద్ద చేసేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ విధానంలో డివిజన్లో సుమారు 50 మొక్కలకు పైగా వివిధ ప్రాంతాలలో కార్యకర్తలు నాటారు. బిజెపి పార్టీ ఏ పని చేసిన అది దేశానికి, సమాజానికి శాశ్వతంగా ఉపయోగపడేలా ఉంటుందని గొప్పగా చాటారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు భీ శ్వ ఓం ప్రకాష్, ఎక్స్ కార్పొరేటర్ వై కృాఎష్ణ, వివేకానంద, రాకేష్ ,దీపక్, సుదర్శన్, జ్ఞానేశ్వర్, విజయ్ సింగ్ ,డేవిడ్ ,దేవరాజ్, సోలంకి రేఖ, సోనీ, సురేష్, హరి ,నితిన్ ,శ్యామ్ నాయుడు ,కిరణ్, ప్రసాద్, నాగేశ్వరరావు, లలిత తదితరులు పాల్గొన్నారు

## రహ్మత్‌నగర్ చౌరస్తా అభివృద్ధి , రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోండి : కార్పొరేటర్ సీఎన్ రెడ్డి



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్..డివిజన్ ప్రజలతో పాటు రహ్మత్‌నగర్ మీదుగా ప్రయాణం సాగిస్తున్న వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలంటే వెంటనే చౌరస్తాని అభివృద్ధి పరచడంతో పాటు రోడ్డు విస్తరణ పనులు చేపట్టాల్సిన అవసరముందని శనివారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి ముందు డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి తన డిమాండ్‌ని వెల్లబుచ్చారు. ఈ మేరకు రహ్మత్‌నగర్‌లోని తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న జంక్షన్ అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలన్న తలంపుతో ఆ దిశగా చర్యలు ప్రారంభించాము. కౌన్సిల్ సమావేశంలో నేను అడిగిన ప్రశ్నకు సమాదానం ఇస్తు భూసేకరణలో భాగంగా ప్రభావితమవుతున్న ఆస్తులు, ఇండ్ల యజమానులకు పలువురికి నోటీసులు అందజేశాము, నిబంధనల ప్రకారం మిగిలిన వారికి సైతం నోటీసు అందజేసి వివరాలు సేకరించిన అనంతరం నష్టపరిహారం అందజేసే ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలుపుతూ సాద్యమైనంత త్వరలో రహ్మత్‌నగర్ జంక్షన్ అభివృద్ధి, రోడ్డు విస్తరణ పునులు జరిగే విధంగా చర్యలు తీసుంటామని జీహెచ్ఎంసీ శాఖ స్పష్టం చేసినట్టు సీఎన్.రెడ్డి తెలిపారు.

## ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

సైఫాబాద్, మేజర్‌న్యూస్ : : మేజర్ న్యూస్. ఉపాధి కోసం నగరానికి వలస వచ్చి అప్పులు చేసి కొన్న ఆటోలకు వడ్డీలు కట్టలేక, అప్పుల ఊబిలో కూరుకు పోతున్న ఆటో డ్రైవర్లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆధు కోవాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్( కేకేసి) విజ్ఞప్తి చేసింది.శనివారం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కేకేసి చైర్మన్ కౌశల్ సమీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్ రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుదక్ష మల్లేష్ తదితరులు శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో ఆటోలు నడువుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్న ఆటో డ్రైవర్లు వీదినపడ్డారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలకు గిరాకీ లేక ఫైనాన్సుల్లో తీసుకువచ్చిన ఆటోలకు డబ్బులు చెల్లించకపోవడంతో ఫైనాన్సర్లు ఆటోలను పట్టుకు పోతున్నారని, ప్రభుత్వం తక్షణమే ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి ఆధుకోవాలని కోరారు. అదేవిధంగా నగరంలోని కొన్ని ఆటో షోరూమ్ ల యాజమాన్యాలు రెండు లక్షల 30 వేలు ఉన్న ఆటోలను బ్లాక్ మార్కెట్లో రెండు లక్షల 80 వేల వరకు విక్రయిస్తున్నారని వారు ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తున్న ఆటో షోరూంలపై చర్యలు తీసుకోవాలని, ఆటోలు నడువుకొని జీవనం సాగిస్తున్న ఆటో డ్రైవర్లకు మాత్రమే ఆటో షోరూం ధరల ప్రకారం ఆటోలను విక్రయించాలని డిమాండ్ చేశారు. మంత్రి హామీ : ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృాఎష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృాఎషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.